క్లుప్తంగా

రెడ్‌క్రాస్ కార్యవర్గానికి సన్మానం



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న ప్రజా భారతి సాహితీ సంస్థ సభ్యులు

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన మోత్కూరుకు చెందిన గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, డైరెక్టర్లు ఎస్.ఎస్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌ఓ గుండు ప్రసాద్‌లను శుక్రవారం ప్రజా భారతి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా భారతి సహితీ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

చౌటుప్పల్ : పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలికంటి సత్యం అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18నుంచి సీపీఐ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బచ్చనగోని గాలయ్య, కురిమిద్దె శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, వీరస్వామి, ఉడుత రామలింగం, ఎస్.ఎ.రెహ్మాన్, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్, కొండూరు వెంకటేశం, రాములు, నర్సింహ్మా, భిక్షపతి, అంజయ్య, యాదయ్య, కౌసల్య, అంజయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మోత్కూరు : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మండలంలోని రాగిబావి గ్రామంలో శుక్రవారం సీపీఎం గ్రామ శాఖ సమావేశం ఝన్నం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు పానుగుల్ల రమేష్, దడిపల్లి ప్రభాకర్, మెండు శేఖర్‌రెడ్డి, ఝన్నం కమలమ్మ, గనగాని అండమ్మ, బాసాని కిష్టయ్య, మధనాచారి, ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతిని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 11న నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని విజయవంతం చేయాలని పూలే జయంతి ఉత్సవ సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌సీ హోటల్ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 10న మహాబైక్ ర్యాలీ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త నర్సింహ, రాజు, ఏశాల అశోక్, కొడారి వెంకటేష్, గుర్రం వసంత, పిట్టల బాలరాజు, తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, శ్రీకాంత్, పచ్చర్ల జగన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

బొమ్మలరామారం : ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో భారతమ్మ, శంకర్, ఆనంద్,లక్ష్మి, నాగమయ్య, శ్రీకాంత్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మోత్కూరు ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవినేని అరవిందరాయుడు, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడెల్లి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా బోళ్ల హన్మంతు, కోశాధికారిగా గాదె వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంస్థ మాజీ అధ్యక్షుడు తొర్ర ఉప్పలయ్య, మాజీ కార్య దర్శి జయశ్రీ, మనోహరాచారి, ఎస్.ఎన్.చారి, మొగుళ్లపల్లి సోమయ్య, యాదగిరి, సూరోజు భాస్కరాచారి, కోమటి మత్స్యగిరి, బయ్యని రాజు, బయ్యని వెంకటేశ్వర్లు, మల్లేషం, గొడుగు బాలరాజు, నీల యాకయ్య, జవ్వాజి మహేందర్, సజ్జనం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా బూత్‌లలో పార్టీ జెండాలను ఎగుర వేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, సోమయ్య, గుంటి సతీష్, నోముల వెంకన్న, సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, సందీప్, నల్ల మాశిరెడ్డి, వంగాల శ్రీను, వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

11న సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 11న మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాలశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలన్నారు.

నిర్మాణంలో జాప్యం.. నెరవేరని లక్ష్యం

- మోత్కూర్‌లో వైకుంఠధామం నిర్మాణానికి రూ.కోటి మంజూరు
- గతేడాది జనవరిలో పనులు ప్రారంభం
- నేటికి పూర్తికాని శ్మశానవాటిక
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ కరువు



అసంపూర్తిగా వైకుంఠధామం నిర్మాణ పనులు

మోత్కూరు : ప్రతి మనిషి చివరి మజిలీ సజావుగా సాగాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మిస్తోంది. అయితే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదు. మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో నూతన వైకుంఠధామం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1 కోటి నిధులను మంజూరు చేసింది. కొత్త బస్టాండ్ సమీపంలోని బిక్కేరు చెంతన 245 సర్వే నెంబర్‌లోని 2.26 ఎకరాల స్థలంలో నిర్మించాలని మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసింది. కాగా వైకుంఠధామం నిర్మాణ పనులను వైఎంఆర్ ప్రాజెక్టు టెండర్ దక్కించుకుని గతేడాది జనవరిలో వైకుంఠధామం నిర్మాణ పనులను ప్రారంభించారు. టెండర్ అగ్రిమెంట్ ప్రకారం గతేడాది ఆగస్టులోనే నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉంది. కానీ నేటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే పనులు సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నెమ్మదిగా సాగుతున్న పనులు..

మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన వైకుంఠధామం నిర్మాణ పనులు నెమ్మదిగి సాగుతున్నాయి. గతేడాది ఆగస్టులో పూర్తి కావాల్సి ఉన్నా ఇప్పటి వరకు సగం పనులైనా పూర్తి కాలేదు. స్నానాల గదులు, స్టోర్ రూం, విజిటర్ షెడ్లు నిర్మాణంలో ఉన్నాయి. వీటితో పాటు పూజా మండపం, ఆర్చి, ఆఫీస్ రూం పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయి. దింపుడు కళ్లెం, విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. గేట్లు, ఓవర్ హెడ్ ట్యాంకు, బిక్కేరు వైపు ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. సకాలంలో వైకుంఠధామం నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో దహన సంస్కారాల కోసం నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తొలగించాలి



వైకుంఠధామం పూర్తి కాకపోవడంతో మృతదేహాలను దహనం చేసేందుకు మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వైకుంఠధామ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించి దహన సంస్కారాలు చేసేందుకు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నాం.

– అవిశెట్టి అవిలుమల్లు, మోత్కూరు

అధికారుల పర్యవేక్షణ పెరగాలి



వైకుంఠధామం నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయించాలి. వర్షాకాలంలో మృతదేహాలను దహనం చేయడానికి మృతుల కుటుంబాలు, బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు అధికారుల పర్యవేక్షణ పెరగాలి. వైకుంఠధామంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి.

–బయ్యని రాజు, మోత్కూరు

త్వరితగతిన పూర్తి చేయిస్తాం

వైకుంఠధామం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని నిర్మాణ పనులు పూర్తి చేశాం. మరికొన్ని పనులు పూర్తి కావాల్సి ఉంది. త్వరితగతిన పనులను పూర్తి చేసి వైకుంఠధామాన్ని మున్సిపల్ అధికారులకు అప్పగిస్తాం.

– మనోహర, డీఈఈఈ పబ్లిక్ హెల్త్

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



ఈదురు గాలులకు కూలిపోయిన పౌల్ట్రీ ఫామ్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

ఆత్మకూరు(ఎం): అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పారుపల్లి, టి. రేపాక గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులతో కూలిపోయిన పౌల్ట్రీఫామ్‌లను పరిశీలించారు. పౌల్ట్రీఫామ్ యజమానులు లగ్గాని రమేష్ గౌడ్, పోతుగంటి అంజయ్య, శ్రీనువాస్, రాములుతో మాట్లాడారు. జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని పల్లెపహడ్ -పారుపల్లి ఎక్స్‌రోడ్డు నుంచి గుండాల మండలం సుద్దాల మధ్య పెద్ద వాగుపై నిర్మించిన బ్రిడ్జీ, చెక్ డ్యామ్‌ను పరిశీలించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కాంబోజు భాను, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, మల్లేశం, సుంచు నాగరాజు, యాస మహేందర్‌రెడ్డి, దుంప పరుశరాములు, మహేష్ పాల్గొన్నారు.

వైభవంగా రంగనాయక స్వామి రథోత్సవం

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామ శివారులో గల శ్రీ రంగనాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి రథాన్ని భాజ భజంత్రీలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్, ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్, నాయకులు మోకు మధు సూదన్ రెడ్డి, పార్యారం రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందించిన ఘనత బీఆర్ అంబేడ్కర్‌దే

భువనగిరి : భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కే దక్కుతుందని రాష్ట్ర షీప్ అండ్ గోట్ కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మున్సిపల్ ఫ్లోలీడర్ ప్రమోద్‌కుమార్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు ఆయుధాలు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు ఆయుధాలు అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హన్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గతంలో కంటే అత్యంత మెజార్టీ సాధిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి ఫలాలను ప్రజలకు చేరవేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జనగాం పాండు, ప్రకాష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



భూదాన్‌పోచంపల్లి :నూతన కార్యవర్గ సభ్యులకు నియామకపత్రాలను అందజేస్తున్న పాక మల్లేశ్

భూదాన్‌పోచంపల్లి : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. శుక్రవారం ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, రాంలింగంపల్లి గ్రామాల్లో ఆ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రియాల గ్రామశాఖ అధ్యక్షుడిగా పానుగంటి లింగస్వామి, ప్రధానకార్యదర్శిగా యా దగిరి, ఉపాధ్యక్షులుగా మైపాల్‌నాయక్, ఇస్తారి, బోయిని రాజు, కోశాధికారిగా మారేపల్లి సురేందర్‌రెడ్డి, సహాయకార్యదర్శిగా శినిగారం సురేశ్, కార్యదర్శులుగా సుధీర్‌కుమార్, పరమేశ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే రాంలింగంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా బంటు గణేశ్, గౌరవ అధ్యక్షులుగా మండల వెంకటయ్య, కొండల్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా దుర్గాప్రసాద్, లకావత్‌నాయుడు, ప్రధానకార్యదర్శిగా రమావత్ శ్రీనివాస్, కోశాధికారిగా రవి, ఆర్గనైజర్ బంటు శివతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్తలు కళ్లెం రాఘవరెడ్డి, కోర్ కమిటీ సభ్యులు సామ మోహన్‌రెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, తోట శ్రీనివాస్, కాసుల అంజయ్య, సాయిరాం, రాజేశ్వర్, చొక్కా రెడ్డి, వెంకటేశం, జితేందర్‌రెడ్డి, నర్సింహ, శ్రీశైలం, ఎంపీటీసీ బుచ్చయ్య, సర్పంచులు బొడిగె శంకరయ్య, చిన్నలచ్చి లింగస్వామి పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నోముల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా రాముల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గా బుర్ర లక్ష్మీ నర్సింహ, కోశాధికారిగా బట్టు నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు గరిసె రవి, సంజీవరెడ్డి, పలుసం సతీష్,బాతరాజు బాల్ నర్సింహ, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం : మండల కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికలో స్థానిక నాయకులను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు కృష్ణ అన్నారు. శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత నిర్ణయాలతో చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీని గ్రూప్‌లుగా తయారు చేశారన్నారు. సమావేశంలో చిలుకూరి అంజయ్య, మందుల బాలకృష్ణ, మైలారం రాములు, నర్సింహ, అందె నరేష్, బైకని నరేందర్, బోయిని నర్సింహ, యాదయ్య, మల్లేష్, ధానయ్య, రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన గంగదేవి అంజయ్య, రమావత్ రవితో పాటు ఇంద్రియాల గ్రామానికి చెందిన బందారపు నర్సింహకు రూ.5వేల చొప్పున శుక్రవారం బీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొబ్బల జితేందర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాక మల్లేశ్, వెంకటేశం, అనిరెడ్డి జగన్‌రెడ్డి, ఉడుతల సాయిరామ్, తోట శ్రీనివాస్, టింగిల్‌కార్ వెంకటేశం, జంగారెడ్డి, చింతల శ్రీశైలం పాల్గొన్నారు.

మార్క నర్సమ్మకు నివాళి

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకకు చెందిన మార్క నర్సమ్మ ఇటీవల మృతి చెందింది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుధాకర్,రాజి రెడ్డి,యాదయ్య, మల్లేశం ,నీలం బాపు రావు, రఘునాధం పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

చౌటుప్పల్: యోగా సాధనతో మానసిక ప్రశాంతత కలుగుతుందిన యోగా గురువులు సంజీవరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. పట్టణ కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోమ శ్రీనివాస్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన యోగా, మెడిటేషన్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చెన్నగోని అంజయ్యగౌడ్, గంగాపురం గంగాధర్, బీమిడి మోహన్‌రెడ్డి, పాలకూర్ల పాండు, పబ్బు రవీందర్, తాడూరి పరమేష్, రామకృష్ణ, సరిత, యోగేశ్వర్, వసంత, విజయలక్ష్మీ, శ్రీలత, లక్ష్మణ్, శ్రీనివాస్, అశోక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో 'ఇఫ్తార్'

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడీబజార్, పద్మశాలీ కాలనీలలోని మసీదుల్లో శుక్రవారం టీడీపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకారపు రమేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సూదగాని పాండు, పట్టణ అధ్యక్షులు దామెర సత్యనారాయణచారి, మహేశ్వరం వెంకటేశ్వర్లు, గాలిబ్, యాదగిరి, మెంట ఎల్లేష్, వర్రె లింగయ్య, మల్లయ్య, జనార్ధన్, మసీద్ కమిటీ అధ్యక్షులు ఎం.డి.మజీద్, ఈద్గా అధ్యక్షులు ఖాజామియా, ఖాసీం, రఫీ, మహ్మద్‌అలీ పాల్గొన్నారు.

బుజిలాపురంలో, పొడిచేడు గ్రామాల్లో బలగం ప్రదర్శన

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం, పొడిచేడు గ్రామాల్లో శుక్రవారం బలగం సి నిమాను ప్రదర్శించారు. పొడిచేడు గ్రామంలో సర్పంచ్ మధు సహకారంతో సి నిమాను ప్రదర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, అంజయ్య, పద్మారెడ్డి, సంజీవరెడ్డి, యాదయ్య, నూర్ మహ్మద్, లక్ష్మీనారాయణ, రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, యా దిరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి

బొమ్మలరామారం : అసంఘటిత రంగ కా ర్మికులకు జీవిత బీమా సౌకర్యం కల్పించా ల ని ప్రజా సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. శుక్రవారం స్థాని క విలేకరులతో ఆయన మాట్లాడారు. భ వన ని ర్మాణ కార్మికులతో పాటు గ్రామ పంచా యతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సుదర్శన్, నర్సింహ, రమేష్ సుదర్శన్, రాజు ముదిరాజ్, రాంబాబు,నరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

చౌటుప్పల్ : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, బోయ దేవేందర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవనంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వారిని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో నర్సింహ, అంజిరెడ్డి, సైదులు, సుధాకర్, ప్రదీప్‌జీ, నర్సింహ, శ్రీహరి, ఎం.ఏ.ఖయ్యూం, శ్రీనివాస్, అచ్చయ్య, నర్సింహ, వెంకటేష్, దేవేందర్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



చౌటుప్పల్ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ఆత్మకూరు(ఎం)లో..



వలిగొండ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భువనగిరి : పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా శాఖ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాచరాజు జయప్రకాష్, సభ్యులు జంపాల అంజయ్య,షేక్ హమీద్ పాష, రాంమూర్తి, శంకర్ రెడ్డి, బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: మండలకేంద్రంతో పాటు వేములకొండ, వర్కట్‌పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వామి, వేణు మాధవి, జ్యోతి, సత్యవతి, సువర్ణ, వెంకటేశ్వర్లు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యసూత్రాలు పాటించాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని పల్లె దవాఖానా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యుడు శశిధర్, సీహెచ్‌ఓ చంద్రశేఖర్, హెచ్‌ఈఓ సత్యనారాయణ, శశికళ, ఖలీల్, శ్రీనివాస్, వేణు, యాదమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి, సీహెచ్‌ఓ భాషయ్య, ఏఎన్ఎం పర్వీన్, మేల్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదలకు అన్యాయం



ఆత్మకూరు (ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆత్మకూరు(ఎం): కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదలకు అన్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలు దేశ సమైక్యత, సమగ్రతకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు బీజేపీకో హఠావో.. దేశ్‌కో బచావో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, సుంకరి హరిశ్చంద్ర, మండల కార్యదర్శి జల్లి రాములు, నాయకులు రాజమణి, దయాకర్‌రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, మారుపాక వెంకటేషం పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రైల్వేగేటు వద్ద బీజేపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైల్వే అండర్‌పాస్ సాధన కమిటీ కోఆర్డినేటర్ బందెల సుభాష్ మాట్లాడుతూ రైల్వేట్రాక్‌కు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు నిర్మించే వరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. వివిధ పనుల నిమిత్తం ప్రజలు రాత్రి సమయంలో రైల్వే ట్రాక్ దాటాలంటే బయపడుతున్నారన్నారు. దీక్షకు పలు కుల సంఘాలు, వ్యాపార సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. దీక్షలో కూర్చున్న వారు మిట్టపల్లి భాస్కర్, కటిక వెంకటేష్, చింతకింది భాస్కర్ ఉన్నారు. కార్యక్రమంలో బడుగు జహంగీర్, చిరిగె శ్రీనివాస్, రాజు, పడాల శ్రీనివాస్, తోట మల్ల య్య, సిద్దులు, పస్తం ఆంజనేయులు, నరసింహరెడ్డి, పత్తి రాములు, సందీప్, మురళి, వెంకటేష్, హనుమంతు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై డే వేడుకలు



భువనగిరి : మన్నా చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



రామన్నపేటలో..



భూదాన్‌పోచంపల్లి : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని మన్నా చర్చి, గాస్పల్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని జమ్మాపురంలో గల చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని బాప్టిస్ట్ చర్చి, గిల్గాలు చర్చి, అగ్నిప్రవేశం ప్రార్థన మందిరం , యెహోవా చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఏసుప్రభువు శిలువపై తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు జాకబ్‌రాజు, తిమోతి, ఇశ్రాయిల్, సోను, డానియల్, కవిత, సరిత, అనిల్, జాన్‌మనోమర్, పాండు, అబ్రహం, అనోక, బాలయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సియోను సువార్త సంఘంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ రేపాల ప్రకాష్‌గుప్తా, అధ్యక్షుడు ప్రభువరకుమార్, కార్యదర్శి జెస్సీ మార్టిన్, కోశాధికారి కేజే అబ్రహంకుమార్, మేరీజాన్‌మేస్త్రీ, సువర్ణ, స్వర్ణలత, స్వరూపారాణి, హిజ్కియా, ప్రతాప్‌కుమార్, వరప్రసాద్, మరియమ్మ, డేవిడ్ పలువురు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రె డ్డి ఆ్వాధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. నంబర్ ప్లేటులేని ఏడు వాహనాలను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలకు మేలు



మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దయ్యంబండ తండా, మంచిరోజు మామిళ్ల, జేతిరామ్ తండా, ములకలపల్లి గ్రామాల్లో హత్‌సే హత్ జోడో యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏలగల రాజయ్య, మధుసుధన్ రెడ్డి, రాహుల్ గౌడ్, శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, భాస్కర్‌నాయక్, ఎంపీటీసీలు వనజ హనుమంత రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ప్రతిభ రాజేష్, సర్పంచ్ వెంకటేష్, చైతన్య, వెంకటేష్ పాల్గొన్నారు.

'పల్లె పల్లెకు ఓబీసీ - ఇంటింటికీ బీజేపీ' పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న పల్లె పల్లెకు ఓబీసీ - ఇంటింటికీ బీజేపీ కార్యక్రమానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ, ఓబీసీ మోర్చా మండల, పట్టణ అధ్యక్షులు ముత్తినేని తిరుమలేష్, రాదారపు మల్లేషం, గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు, కార్యదర్శి సజ్జనం మనోహర్, నాయకులు చేకూరి మల్లేషం, లక్ష్మణ్, యాకు, వెంకన్న, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వం కుట్ర

భువనగిరి : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని బీజేపీ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జైలు నుంచి విడుదల కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, నీలం రమేష్, కౌన్సిలర్ రత్నపురం బలరాం, జనగాం నరసింహచారి, వెంకటేశ్వర్లు, కపిల్, బలరాం, లక్ష్మణ్, భాస్కర్, రామకృష్ణ, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.